క్లుప్తంగా

నేడు చౌటుప్పల్‌లో ఆగనున్న కేంద్ర మంత్రి

చౌటుప్పల్ : ఖమ్మం పర్యటన నిమిత్తం హైదరాబాద్ నుంచి జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆగనున్నారని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ వద్దకు చేరుకుని ఘనంగా స్వాగతం పలకాలని కోరారు.

పత్తిపంట పరిశీలన


రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ దేవ్‌సింగ్

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలోగల వరి పొలాలు, పత్తి చేలను భువనగిరి ఏడీఏ దేవ్‌సింగ్ గురువారం పరిశీలించారు. పత్తి పంటకు పేనుబంక తెగులు ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు మోనోక్రోటోపాస్ పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఈఓ వెన్నెల ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

చౌటుప్పల్: చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం భువనగిరి అదనపు డీసీపీ రవికుమార్ సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్ రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట సీఐ దేవేందర్ ఉన్నారు.

లక్కారం చెరువు పరిశీలన


చెరువును పరిశీలిస్తున్న ఐబీ డీఈ అర్జున్‌రెడ్డి

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో ఉన్న చెరువును ఐబీ డీఈ అర్జున్‌రెడ్డి, ఏఈ దీప గురువారం సందర్శించారు. చెరువు కట్ట బలహీనంగా మారిందని మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్‌లు ఇటీవల చేసిన ఫిర్యాదు చేసిన నేపథ్యంలో చెరువు కట్ట, తూము ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదిక అందజేస్తామని తెలిపారు. వారి వెంట పాశం రఘుపతి, కృష్ణయ్య, కృష్ణ, శ్రీనివాస్, యాట రమేష్ తదితరులున్నారు.

మంత్రికి ఎమ్మెల్యే చిరుమర్తి కృతజ్ఞతలు


మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట: రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవనాల నిర్మాణానికి రూ 5.75కోట్లు మంజూరు చేసినందుకుగాను మంత్రి హరీశ్ రావుకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు గురువారం ఆయనను హైదరాబాద్‌లో కలిశారు. టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా నార్కట్‌పల్లిలోని ప్రైమరీ హెల్త్‌సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విన్నవించారు.

వలిగొండ తహసీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి

వలిగొండ: వలిగొండ నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన మేడ్చల్ మల్కాజ్‌గిరి నుంచి బదిలీపై వలిగొండకు వచ్చారు.

పోషకాహారం తీసుకోవాలి

రామన్నపేట: గర్భిణులు, బాలింతలు విధిగా పోషకాహారం తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారిత అధికారిణి భార్గవి అన్నారు. గురువారం రామన్నపేటలో నిర్వహించిన మహిళా సాధికారిత అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆకుకూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో హెల్ప్‌లైన్ సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమలత, వైద్యురాలు నిఖిత, పుష్ప పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్: రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించి వారి సమ్మెను విరమింపజేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, బోడ భాగ్య, సుబ్బూరి సత్యనారాయణ, సిల్వేరు రమాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, పోతరాజు జహంగీర్, కొంగరి మారయ్య, మొరిగాడి రమేష్, గడ్డం వెంకటేష్, తూటి వెంకటేష్, కూరెల్ల నరసింహ, ఎస్కే శ్రీను పాల్గొన్నారు.

రసాభాసగా మున్సిపల్ సమావేశం

- టీటీడీ కల్యాణమండపం స్వాధీనంపై పాలకపక్షం, అధికారుల తీరుపై మండిపడిన బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లు
- స్వాధీనం అంశం వెనక్కి తీసుకున్న పాలకవర్గం
- అభివృద్ధి చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమణ


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు

భువనగిరిటౌన్: మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అధ్యక్షతన గురువారం జరిగిన భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. ధార్మిక కార్యక్రమాలకు ఉద్దేశించిన టీటీడీ కల్యాణమండపాన్ని ఎలా స్వాధీనం చేసుకుంటారని బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లు పాలక పక్షం, అధికారుల తీరుపై మండిపడ్డారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని ఎజెండాలో ప్రతిపాదించారని బీజేపీ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ కల్యాణమంపాన్ని స్వాధీనం చేసుకుని టౌన్ హాల్ నిర్మించాలని ఎజెండాలో పేర్కొనడంపై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ నిలదీశారు. చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ కల్యాణ మండపం స్వాధీనం అంశాన్ని ఎజెండా నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు, కల్యాణమండపానికి అవసరమైన మరమ్మతులను చేసి యథావిధిగా కొనసాగేలా సహకరిస్తామని పేర్కొనడంతో సభ్యులు శాంతించారు. అనంతరం కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, పడిగెల రేణుకప్రదీప్, రత్నపురం జలరాం, నల్లమాస సుమ తదితరులు మాట్లాడుతూ పండుగలు, తెలంగాణ ఆవిర్భావ వేడుకల పేరిట భారీ మొత్తంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. జిట్టా వేణుగోపాలరెడ్డి , తంగెళ్లపల్లి శ్రీవాణి, ఊదరి లక్ష్మి, వడిచెర్ల లక్ష్మి మాట్లాడుతూ వార్డులు సమస్యలు పేరుకుపోతున్నాయని, వీధి కుక్కలు, కోతులను నియంత్రించే చర్యలు తీసుకోవాలన్నారు. 15 అంశాల్లో 14 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ అని చెప్పి రూ.40 వేలు టోకరా

- బొమ్మలరామారంలో ఆలస్యంగా వెలుగులోకి..

బొమ్మలరామారం: మండలానికి తాను కొత్తగా వచ్చిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అని ఓ వ్యక్తి నమ్మబలికి రూ.40 వేలు ఫోన్‌పే ద్వారా కొట్టించుకొని వ్యాపారిని బురిడి కొట్టించిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. ఓ గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 15వ తేదీన బొమ్మలరామారానికి చెందిన మీసేవ నిర్వాహకుడు హరీఫ్‌కు ఫోన్ చేసి, తాను మీ మండలానికి కొత్తగా వచ్చిన ఆర్ఐ అని, తన పేరు సాగర్ అని చెప్పాడు. తమ బంధువులు హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ఉన్నారని వారికి రూ.40వేలు ట్రాన్స్‌ఫర్ చేయాలని, తరువాత మీసేవ కేంద్రానికి వచ్చి ఇస్తానని నమ్మబలికాడు. మనీ ట్రాన్స్‌ఫర్ సదుపాయం తన వద్ద లేదని హరీఫ్ అనడంతో మీకు తెలిసిన వ్యక్తికి చెప్పాలని గుర్తు తెలియని వ్యక్తి కోరాడు. దీంతో మీ సేవా నిర్వాహకుడు మండల కేంద్రంలోని అమల ఇంటర్‌నెట్ సెంటర్ నిర్వాహకుడు మహేందర్‌కు ఫోన్ కాన్ఫరెన్స్ కలిపి ఆర్ఐకు అర్జెంట్‌గా రూ.40 వేలు మనీ ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలిపాడు. తనకు యాక్సిడెంట్ జరిగి ఇంట్లోనే ఉన్నానని, తన వద్ద నగదు లేదని మహేందర్ తెలిపాడు. తనకు మనీ అత్యవసరమని గుర్తు తెలియని వ్యక్తి తెలిపాడు. దీంతో మహేందర్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణం వ్యాపారి నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డికి ఫోన్ చేసి, ఆర్ఐకు అత్యవసరంగా రూ.40 వేలు ఫోన్‌పే చేయాలని కోరాడు. అగంతకుడు కూడా రిక్వెస్ట్ చేయడంతో రూ.40 వేలను అతను తెలిపిన నంబర్‌కు ఫోన్‌పే చేశాడు. కొంత సమయం తర్వాత తాను మాట్లాడిన సెల్ ఫోన్ నంబర్‌ను సంప్రదించగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఫోన్‌పే చేసిన నంబర్‌కు డయల్ చేయగా మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌లో గల ఓ పెట్రోల్ బంక్‌లోని వ్యక్తి మాట్లాడాడు. ఓ వ్యక్తి తమ బంక్‌కు వచ్చి రూ.4వేలు కమీషన్ ఇచ్చి, మిగతా రూ.36 వేలు తీసుకెళ్లినట్లు తెలిపాడు. మోసపోయాయని గుర్తించిన వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాగా.. రూ.40 వేలు టోకరా ఇచ్చిన అగంతకుడు ఓ మోసగాడని గతంలో గద్వాల్, వనపర్తి, వరంగల్ జిల్లాల్లో తాను ప్రభుత్వ అధికారినని చెప్పి డబ్బులు తీసుకుని బురిడి కొట్టించినట్లు తెలిసింది.

గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీశైలం

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీపీ చీర శ్రీశైలం కోరారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో సర్పంచ్ బీమగాని రాములు ఆధ్వర్యంలో రూ.4 లక్షల జీపీ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణాల పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, నరేష్, వెంకటేశ్, కిషన్, సుజాత, నవనీత, రమ, మౌనిక, స్వప్న పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది


మాట్లాడుతున్న నారాయణరెడ్డి

భువనగిరి : రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధికి దార్శనికుడు ప్రధానమంత్రి మోదీ అని కొనియాడారు. బీబీనగర్-నడికుడి మార్గం డబ్లింగ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. రూ.7,539 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్రంలో రైల్వే డబ్లింగ్ పనులకు ఆమోదించారని వెల్లడించారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. డబ్లింగ్ ఏర్పాటు వల్ల ప్రయాణికులు సలభతరంగా ప్రయాణం చేయవచ్చాన్నారు.

ఆలేరు అభివృద్ధికి ప్రభుత్వ విప్ కృషి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి


గోడ గడియారాలు అందజేస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం): ఆలేరు అభివృద్ధికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత కృషి చేస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత జన్మదినం సందర్భంగా మోత్కూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ అందించిన 500గోడ గడియారాలను గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా సభ్యుడు కోరె భిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత, నాయకులు సోలిపురం అరుణ, కోరె వెంకన్న, నాతి రాజు, పుట్ట నర్సిరెడ్డి, తవిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

గుండాల: రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సుమారు 10 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ తూనం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, సతీష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాదలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆలేరురూరల్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆలేరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. దుర్గమ్మ గుడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఇద్రీస్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కమిటీ చైర్మన్ గౌరిశెట్టి మునీందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపునూరి వీరేశం, మండల, పట్టణ అధ్యక్షులు కుమార్, అయిత వెంకటేష్, ప్రకాష్, సత్యం, శ్రీనివాస్, సీతారాములు, వెంకటేష్, రాజేశ్వర్, భిక్షపతి, కృష్ణ, జగదీష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి


మాట్లాడుతున్న డాక్టర్ కుడుదుల నగేష్

భువనగిరిటౌన్: అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇప్పుడు గృహలక్ష్మి పథకంలో రేషన్ కార్డ్ నంబర్ తప్పనిసరి చేయడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, జిల్లా నాయకులు రసూల్ ఖాన్, ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

వంద శాతం వ్యాక్సినేషన్‌కు కృషి చేయాలి


మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు

భువనగిరి: 5 సంవత్సరాల లోపు పిల్లలకు వంద శాతం ఇమ్యూనైజేషన్ వ్యాక్సినేషన్ పూర్తి చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలని డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో అక్షనాయిడ్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ అంశాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలుకు పౌష్టికాహారం, పిల్లలకు టీకాలు ఇచ్చే అంశంపై డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, వినోద్, సాయిరెడ్డి, రాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అక్షనాయిడ్ రాష్ట్ర ప్రాజెక్టు లీడ్ డాక్టర్ ఇర్ఫాన్, హ్యూమన్ రైట్ డిఫెండర్ సురుపంగ శివలింగం, అక్షనాయిడ్ ప్రతినిధులు మాధవి, చంద్రకళ, శోభారాణి, ప్రేమలత, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


పమేలా సత్పతికి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పమేలా సత్పతిని కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికులను క్రమబద్ధీకరించడంతో పాటు పీఆర్సీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆరోగ్య బీమా, కనీస వేతనం రూ.26వేలు, వ్యక్తిగత సెలవులు, విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ప్రమాదబీమా వర్తింపజేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో మాద నర్సింహారావు, గద్ద సమ్మయ్య, నాయిని సతీష్, మహేందర్, కుక్క నరేశ్, మల్లేశం ప్రసాద్, జాని, సీనయ్య ఉన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

ఆత్మకూరు(ఎం): సీపీఎస్ విధానం రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. ఆత్మకూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పండిట్ పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, సీనియర్ జిల్లా నాయకులు వెంకన్న, మండల శాఖ అధ్యక్షుడు దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శి జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షులు సూరకంటి అనిత, వెలిమినేటి సోమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

అడ్డగూడూరు: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 21న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తపస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టీపీయూఎస్ రాష్ట్ర క్రీడా కోకన్వీనర్ కొత్తకొంట శ్రీధర్ కోరారు. గురువారం అడ్డగూడూరు మండలంలోని డి.రేపాకలోని ప్రభుత్వ పాఠశాలలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పీఆర్సీ కమిటీ వేసి, 317 జీఓతో స్థానికత కోల్పోయిన వారికి సొంత జిల్లాల్లో అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని ప్లకార్డుల ప్రదర్శన

మోత్కూరు: మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలో ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోత్కూరులో రెవెన్యూ డివిజన్ కార్యాలయం లేకపోవడంతో మోత్కూరు, అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ, గుండాల మండలంలోని కొమ్మాయిపల్లి గ్రామాల ప్రజలకు దాదాపు 70కి.మీ. దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుదురవుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, గంజి రాములు, బుంగ నవీన్, నిమ్మల నర్సింహ, బొడ్డుపల్లి యాకయ్య, మంత్రి మధు, గూడ అంజయ్య, పురుగుల మారయ్య, నరేష్, బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి


ధర్నా చేస్తున్న నాయకులు

గుండాల: గుండాల - నూనెగూడెం గ్రామాల మధ్యన బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం బ్రిడ్జిపై అఖిలపక్షం నాయకులు ధర్నా నిర్వహించారు. సుమారుగా 3 గంటల పాటు రోడ్డుపై ధర్నా చేపట్టడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. పోలీసులు అక్కడకు చేరుకుని, వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. దీంతో కొంత ఉద్రిక్త వాతావరణ నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు సర్ది చెప్పి వారిని పంపించి వేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మద్దెపురం పరశురాములు, అన్నెపర్తి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సూదగాని రామచంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, కొడపర్తి భాస్కర్, కొడిశెట్టి వెంకన్న, ప్రశాంత్, ఎండీ ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దిన్, కనకారెడ్డి, సిరాజోద్దిన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి

వలిగొండ: మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామాల నుంచి రావడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని, సరిపడా బస్సు సర్వీస్‌లు కల్పించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంజూరైన రిక్వెస్ట్ బస్టాప్ నిర్మాణం చేపట్టాలన్నారు. లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాలకు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. వారిలో జ్యోతిబసు, చేకూరి లక్ష్మణ్, వంశీ, సాయి, ప్రసాద్ తదితరులున్నారు.

కక్కిరేణిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు


బోనాల వేడుకల్లో మహిళలు

రామన్నపేట: మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం ముత్యాలమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారిగా నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శివసేన పట్టణ కమిటీ అధ్యక్షుడిగా పవన్‌కళ్యాణ్

భువనగిరి: శివసేన పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా భువనగిరి పట్టణంలోని తాతానగర్‌కు చెందిన పవన్ కళ్యాణ్ యాదవ్ నియామకమయ్యారు. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్ గురువారం నియామకపత్రం అందజేశారు.

బీఎస్పీ మహిళా కన్వీనర్‌గా శిరీష

రామన్నపేట: బీఎస్పీ మహిళా విభాగం మండల కన్వీనర్‌గా ఎన్నారం గ్రామానికి చెందిన కక్కిరేణి శిరీషను నియమిస్తూ రాష్ట్ర కన్వీనర్ నర్ర నిర్మల గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాయావతిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలను చైతన్య వంతులను చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీలోని 9వ వార్డు పరిధిలో జామచెట్లబావి నుంచి కొండాపురం మట్టి రోడ్డుకు గురువారం మరమ్మతులు చేపట్టారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సహకారంతో మంజూరైన రూ.2లక్షల నిధులతో ఈ పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ దబ్బెటి విజయ, రైతు, గ్రామ కోఆర్డినేటర్ దబ్బెటి రమేష్ తెలిపారు.

టీటీడీ ఆస్తులు కాపాడాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని టీటీడీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్‌గుప్తా కోరారు. ఈమేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓకు గురువారం వినతి పత్రం అందజేశారు. కల్యాణ మండపానికి అవసరమైన మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకోరావాలని కోరారు.

రుద్రవెల్లి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

భువనగిరిటౌన్: బీబీనగర్ మండలం, పోచంపల్లి మధ్యలో మూసీ నదిపై చేపట్టిన రుద్రవెల్లి బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బ్రిడ్జి పనులు మొదలుపెట్టినా భూమి కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వకపోవడంతోనే ఆ పనులు ఆగిపోయాయని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

వలిగొండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై పీసీసీ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మాదిగల ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నాడని, ఎస్సీలపై చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులతో కలిసి ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

యువత పోరాట పటిమను పెంచుకోవాలి

సంస్థాన్ నారాయణపురం: విద్యార్థులు, యువత పోరాట పటిమను పెంచుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం, చిమిర్యాల, జనగాం, వావిళ్లపల్లి, కొత్తగూడెం, పుట్టపాక, లచ్చమ్మగూడెం తదితర గ్రామాల్లో యువతకు కేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, వెంకటేశం, సర్పంచ్‌లు కళమ్మ, దోనూరి జైపాల్‌రెడ్డి, పాపయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


ఆలేరులో కాషాయ జెండా ఎగురవేయాలి

తుర్కపల్లి: ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని గోపాల్‌పురం, ధర్మారం, చిన్నలక్ష్మాపురం, నాగాయపల్లి, మల్కాపుర గ్రామాల్లో నిర్వహించిన బూత్‌స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కొక్కండ లక్ష్మీనారాయణ గౌడ్, డొంకెన రాజు, ఆకుల రమేష్, శత్రునాయక్, పెండెం నరసింహులు, మేకల శ్రీను, నరసింహ యాదవ్, చాంద్ పాషా, రాధాకృష్ణ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం

బీబీనగర్: భువనగిరి నియోజకవర్గంలోని పేదలకు అండగా ఉంటామని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నా రు. బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వనం శేఖర్‌గౌడ్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పిల్లలను 10వ తరగతి వరకు చదివిస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు పొట్లోళ్ల శ్యామ్‌గౌడ్, సూరకంటి సత్తిరెడ్డి, నిఖిల్‌రెడ్డి, వాసుదేవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా


మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

చౌటుప్పల్: మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, గంగదేవి సైదులు, బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేష్, కిష్టయ్య, అంజయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

బేకరీ సీజ్

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డలో ఉన్న బేకరీని మున్సిపల్ అధికారులు గురువారం సీజ్ చేశారు. ×గడువు తీరిన కేక్‌ల అమ్మకం౯ శీర్షికన ఈ నెల 13న సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. దీంతో మున్సిపల్ అధికారులు స్పందించి విచారణ జరిపారు. బేకరీలో బూజు పట్టిన బ్రెడ్డు, కేక్‌లు విక్రయిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని, మున్సిపల్ సిబ్బందిచే విచారణ చేయించి బేకరీ సీజ్ చేయించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, మోహన్, శాంతికుమార్ పాల్గొన్నారు.

మోటార్‌సైకిల్ ఢీకొని వృద్ధుడికి గాయాలు

వలిగొండ: మోటారుసైకిల్ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం వలిగొండ మండలంలో చోటుచేసుకుంది. జంగారెడ్డిపల్లెకు చెందిన ఆలకుంట్ల వెంకయ్య పనినిమిత్తం ఆరూర్‌కు వెళ్తున్నాడు. వేములకొండకు చెందిన అజీమియా తన బైక్‌పై వేములకొండ నుంచి ఆరూర్‌కు వస్తుండగా.. కాలి నడకన వెళ్తున్న వెంకయ్యను అజీమియా బైక్ ఢీకొంది. దీంతో వెంకయ్యకు తీవ్ర గాయాలు కాగా.. అజీమియాకు స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తులు 108 కు సమాచారం ఇవ్వడంతో వారిని చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంకయ్యను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

ద్విచక్రవాహనం పైనుంచి పడి..

మోటకొండూర్: ద్విచక్రవాహనం అదుపుతప్పి భార్యాభర్తలకు గాయాలైన సంఘటన మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మోత్కూర్‌కు చెందిన ముస్కు జశ్వంత్‌రెడ్డి, లక్షిత దంపతులు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. గురువారం హైదరాబాద్ నుంచి తమ సొంత గ్రామానికి వెళ్తున్న క్రమంలో కాటేపల్లి గ్రామశివారులోని నిర్మాణంలో ఉన్న కల్వర్టు వద్ద గుంతలమయమైన రోడ్డులో బైక్ అదుపుతప్పింది. ఇరువురితో పాటు వారి కుమార్తెకు కూడా గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం స్థానికులు భువనగిరిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.